నవతెలంగాణ

వరంగల్

1

సోమవారం మార్చి 31, 2025

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

డాక్టర్ సత్య శారద



నవతెలంగాణ-వరంగల్

ఎంతో నిష్ఠతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



నవతెలంగాణ-వరంగల్

ముస్లింలకు గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. .ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసమని,'ఈద్ ఉల్ ఫితర్' పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో కలిసి సంతో షంగా జరుపుకోవాలని మేయర్ కోరుకున్నారు. మహా నగర ప్రజలందరు సుభీక్షంగా సంపూర్ణ ఆరోగ్యంతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లాహ్ ఆశీర్వాదాలు అందాలని మేయర్ ప్రార్థించారు.

నేటితో ముగియనున్న వన్‌టైం సెటిల్మెంట్ స్కీం

కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే



నవతెలంగాణ-వరంగల్

నేటితో ముగియనున్న వన్‌టైం సెటిల్మెంట్ గడువును నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో కోరారు. ఓటిఎస్ గడువు మార్చి 31సోమవారంతో ముగుస్తున్నందున నేడు (మార్చి 31న సెలవు ఉన్నను సిటిజన్ సర్వీసు సెంటర్, మీ సేవా కేంద్రాలు పని చేస్తాయని, వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు అందుబా టులో ఉంటారని అన్నారు. ముఖ్యంగా అధిక మొత్తం బకాయిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని 2024-25 వరకు గల పాత బకాయిలు, బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందాలని అన్నారు.నగర ప్రజలు ఈ బంపర్ ఆఫర్ ను సద్వినియోగం చేసుకోని వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు గాని లేదా సిటిజన్ సర్వీసు సెంటర్, కార్యాలయ ఆన్లైన్ కౌంటర్ల ద్వారా, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా గాని లేదా మీసేవ కేంద్రాల ద్వారా పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

ఎల్ఆర్ఎస్ 25శాతం రిబేట్ సువర్ణ ఆవకాశం కేవలం నేడు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న సెలవు ఉన్నప్పటికీ బల్దియా పరిధిలో ఏర్పాటు చేసిన 10ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లు, పని చేస్తాయని, ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబేట్‌తో ఈరోజు వరకు మాత్రమే ఉన్న ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హెల్ప్ డెస్క్ లో సందే హాలు నివత్తి చేసుకొని ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లింపు లు ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ కోరారు



కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కృష్ణవేణి కళా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కొత్తవాడలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, రచయిత, సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు గన్నమరాజు గిరిజా మనోహర్ బాబుకు కృష్ణవేణి కళా సమితి వారి శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది జీవన సాఫల్య పురస్కారాన్ని అందించారు. కార్యక్రమంలో కళా సమితి అధ్యక్షుడు వట్నాల శ్రీనివాస్-మాలతి కవులు మహమ్మద్ సిరాజుద్దీన్, రాజ్‌కుమార్, నరసింహస్వామి, రాజమోహన్, శ్రీమన్నారాయణ, కుమారస్వామి, పద్మావతి, కీర్తి, ఉదయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఫలితాలలో 'అక్షర' ప్రతిభ



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన భావండ్లపల్లి అక్షర అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 2620 ర్యాంకు సాధించారు. ఫిబ్రవరి 23న జరిగిన గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం శనివారం రాత్రి వెల్లడించింది. ఫిబ్రవరి 23న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మొత్తం 86,667 మంది విద్యార్థులు హాజరు కాగా, శనివారం ప్రకటించిన ఫలితాలలో అక్షర 2620ర్యాంక్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం వనజలత తెలిపారు.ఈ సందర్భంగా అక్షరను పాఠశాల హెచ్ఎం వనజలత ఉపాధ్యాయులు భద్రు నాయక్, ప్రవీణ, ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు అభినందించారు.



వైభవంగా ఉగాది పర్వదిన వేడుకలు

ఆలయాల్లో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొని ఉగాది సమ్మేళనంతో వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇళ్లలో షడ్రుచుల పచ్చడి స్వీకరించి, స్వీట్స్ పంచుకుంటూ సంతోషంగా వేడుకలు చేసుకున్నారు. నెక్కొండ, అలంకానిపేట, అప్పల్రావుపేట, పెద్దకోరుపోలు, నాగారం, దీక్షకుంటతో పాటు శ్రీరామలింగేశ్వర ఆలయం, పలు గ్రామాల్లోని ఆలయాల్లోని పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమ నాయకురాలు మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండకు చెందిన తెలంగాణ ఉద్యమానాయకురాలు మహ్మద్ ఇమాంబి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఇమాంబీ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. పలువురు తెలంగాణ ఉద్యమకారులు, నేతలు ఇమాంబి మృతికి సంతాపం ప్రకటించారు. ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ పథకాల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించి, ఉద్యమకారులకు పథకాలు వర్తించేలా ప్రాధాన్యతనివ్వాలని కోరారు.

జై బాపు జై భీం జై సంయాన్ అభియాన్

సంగెం మండల కో ఆర్డినేటర్‌గా మాసాని యాకుబ్

నవతెలంగాణ-పర్వతగిరి

జై బాపు జై బీమ్ జై సంయాన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ సంగెం మండలం కో ఆర్డినేటర్ గా పర్వత గిరి మండలం లోని ఏనుగల్ కు చెందిన మాసాని యాకుబ్ ను నియమించారు.ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఆమె వెంట మాసాని భిక్షపతి తదితరులు ఉన్నారు.

నెరవేరనున్న 'సన్నబియ్యం' కల

ఏప్రిల్ 1నుంచి పంపిణీ ప్రారంభం

బియ్యం సరఫరాకు సర్వం సిద్ధం



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదవారికి సన్నబియాన్ని అందించేందుకు ఉగాది పండుగ రోజు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు ఆహార భద్రత కార్డు ఉన్న వారికి దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారు. ఏప్రిల్ ఒకటి నుండి పేదవారికి సన్న బియ్యం ఇచ్చేందుకు ఇప్పటికే గోదాములకు వాహనాలలో సన్న బియ్యంను చేరవేశారు. దొడ్డు బియ్యం ఇచ్చే క్రమంలో ప్రతి నెల వరంగల్ నగరంలో వరంగల్, ఖిలా వరంగల్, గీసుగొండ మండలాలకు ప్రతినెల బియ్యం సరఫరా ఆలస్యమవుతుందని, ఇప్పటి నుండి అయినా సరైన సమయానికి సన్నబియాన్ని సరఫరా చేయాలని ఆహార భద్రత కార్డుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కానీ వరంగల్ జిల్లాలోని నర్సంపేట, ఖానాపూర్, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి, సంగెం, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి, మండలాల్లో బియ్యం సరఫరా సరైన సమయానికి పంపిణీ చేసేవారు.ఇది ఇలా ఉంటే పేదవారికి సన్నబియ్యం అందించేందుకు అధికారులు ఇప్పటికే సర్వం సిద్ధం చేసినట్లు సమాచారం. వరంగల్ జిల్లాలో ఏనుమాముల న్యూ గ్రెన్ మార్కెట్, నర్సంపేట, వర్ధన్నపేటలో మూడు గోదాములు ఉన్నాయి. అక్కడినుండి ఇప్పటి వరకు 50శాతం సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాలకు చేరవేశారు. తెలుగువారికి ప్రత్యేకమైన పండుగ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను సంతోషంగా జరుపుకుంటారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశంతో గోదాములలో పనులు చేస్తున్న కార్మికులకు పండుగ రోజు సెలవులు లేకుండా వంద శాతం రేషన్ దుకాణాలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఏప్రిల్ రెండవ తారీకు లోపు 100శాతం సన్న బియ్యం రేషన్ దుకాణాలకు చేరవేస్తారని విశ్వసనీయ సమాచారం. రేషన్ దుకాణాల నుండి అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ, స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన కార్డుదారులకు కుటుంబంలో ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున పంపిణీ చేయనున్నారు. వరంగల్ జిల్లాలో రేషన్ దుకాణాలు 509 ఉండగా, రేషన్ కార్డుల సంఖ్య 2, 66,429 ఉన్నాయి. రేషన్ బియ్యం తీసుకునే సభ్యులు 794, 087 ఉన్నారు. వరంగల్ జిల్లాలో 5014.541 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రతినెల పంపిణీ చేస్తున్నట్లు సమాచారం.

సన్న బియ్యం పంపిణీ అభినందనీయం



పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయం. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం ద్వారా చాలావరకు దొడ్డి దారిన అమ్ముకునీ సన్న బియ్యం కొనుక్కొనే వారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సన్న బియ్యం ఇస్తే అడ్డదారిలో రేషన్ బియ్యం అమ్మకాలు జరగకపోవచ్చు.

(మోహన్ నాయక్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా

సకాలంలో సన్న బియ్యం పంపిణీ



వరంగల్ జిల్లాలో మూడు గోదాములో ఉన్నాయి. వాటి నుండి రేషన్ దుకాణాలకు ముందస్తుగానే బియ్యాన్ని చేరవేస్తున్నాం. ఏప్రిల్ 1 నుండి 15వ తారీకు వరకు ఆహార భద్రత కార్డు కలిగిన వారికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. కార్డదారులకు సమీపంలో ఉన్న రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి బియ్యాన్ని తీసుకోవచ్చు.

(కిష్టయ్య, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి)

హంతకులను శిక్షించాలని శాంతి ర్యాలీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల అనుమానాస్పద స్థితిలో మతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారణమైన దుండగులను శిక్షించాలని ఆదివారం వరంగల్ నగరంలోని లక్ష్మీపురం బెతెస్థ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో కాశిబుగ్గ చౌరస్తా వరకు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ప్రవీణ్ మృతిపై న్యాయవిచరణ జరిపి దుండగులను శిక్షించి, ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి కరుణ్ శ్రావణ్ సంఘం అధ్యక్షుడు కొమ్ము రాజు కార్యదర్శి పొలేపాక ప్రసాద్ కోశాధికారి పొలేపాక సీతయ్య ప్రతినిధులు రాజు, లింగాల విక్టర్, మరుముల్ల ప్రవీణ్, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

సిబిసి చర్చి ఆధ్వర్యంలో..

పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యపై ఏపీ తెలంగాణ ప్రభుత్వాలు సమగ్ర న్యాయవిచారణ జరిపి దుండగులను కఠినంగా శిక్షించాలని సిబిసి చర్చి సీనియర్ పాస్టర్ పుల్ల జగ్జీవన్ బాబ్జి అన్నారు. పాస్టర్ ప్రవీణ్ హత్యను నిరసిస్తూ లేబర్ కాలనీ సిబిసి చర్చి నుండి తెలంగాణ జంక్షన్ వరకు సిబిసి చర్చి సంఘం, ఇతర క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిబిసి చర్చి సీనియర్ పాస్టర్ బాబ్జి క్రైస్తవ సంఘాల నాయకులు కొల్లూరి రాజ్ కుమార్, జన్ను రవి, వివేక్, శ్యాంసుందర్, దీన్ దయాల్, లాజర్, రోహన్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు రాజీవ్ 'యువ వికాస్'

రుణం అందేనా ?

తహశీల్దార్ కార్యాలయంలో సైట్ సమస్య

ధ్రువీకరణ కోసం గంటల తరబడి ఎదురు చూపులు

దరఖాస్తు గడువు పెంచాలని వేడుకోలు



నవతెలంగాణ-వరంగల్

షెడ్యూల్,ఎస్ టీ,బీసీ కులాలకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఇచ్చే రుణాలు వచ్చేనా.. అని ఆశావహులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.దరఖాస్తు చేసుకోవడానికి గడువు చాలా తక్కువ ఉన్నది. కులం ఆదాయం ధ్రువీకరణ పత్రాల కోసం తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తు చేసుకొని తిరుగుతున్నప్పటికీ సైట్ సమస్య లబ్ధిదారులను తీవ్రంగా వేధిస్తున్నది. వారం రోజుల నుండి దరఖాస్తుదారులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ సర్టిఫికెట్లు చేతికి అందడం లేదని పలువురు వాపోతున్నారు. సైట్ రాకపోయేసరికి తాసిల్దార్ సిబ్బంది కూడా ఏం చేయాలో తోచక సైట్ ప్రాబ్లం ఉందని చేతు లెత్తేస్తున్నారు. ఇన్ని సమస్యలను ఎదుర్కొని రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకుంటే నిరుద్యోగ యువతకు రుణం వచ్చేనా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అసలైన నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందా లేదా ఎమ్మెల్యేలకు అనుకూల మైనవారికే రుణాలు అందిస్తారేమో అని అనుమానాలు పలువురిలో రేకెత్తుతున్నాయి.గతంలో దళిత సంక్షేమం కోసం ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ధిదారులు నేరుగా రుణాలు పొంది తమ తమ కుటుంబాలను చక్కబెట్టుకునే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి దళిత,బహుజన సామాజిక వర్గానికి అందవలసిన రుణాలు అందకపోయేసరికి ఎలాంటి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే 2019- 20 లో ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పట్టణాల్లో మున్సిపల్ కార్పొరేషన్, మండలాల్లో ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి సంబంధించిన వారిని ఫైనల్ చేయడంలో అప్పటి ఎమ్మెల్యేలు ప్రమేయంతో సెలక్షన్ చేసి, రుణాలు అర్హులైనరని మెసేజ్లు కూడా పంపించారు కానీ డబ్బులు లబ్దిదారుల బ్యాంకుల్లో జమ కాలేదని ఎంపికైన వారు ఆశపడిన వారికి అందని ద్రాక్ష గానే రుణాలు ఆగిపోయి. ఆ తర్వాత దళిత బంధు అనే నూతన పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను మరింత అభి వద్ధి చేస్తామని అప్పటి ప్రభుత్వం లక్షల్లో దళితులు ఉంటే కనీసం పదుల సంఖ్యలో కూడా లబ్ధిదారులకు రుణాలు అందజేసిన దాఖలాలు కనబడలేదని విమర్శలు వెలు వెత్తు తున్నాయి. కొన్ని గ్రామాలలో చూస్తే ఒక్క లబ్ధిదారున్ని సెలక్షన్ చేసి, దళితుల మధ్యలో విభేదాలు ఏర్పడడంతో దళితుల్లో గందరగోళం సృష్టించిన సంఘటనలు నెలకొని ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 16 నెలలు గడిచిన ఒక స్పష్టమైన ప్రణాళిక సైతం ఇప్పటికీ వెలువడక పోవడంతో ప్రస్తుతం దరఖాస్తు చేసుకుంటే జూన్ మాసంలో అర్హులైన వారికి రుణం మంజూరైన పత్రాలు అందజేస్తామనడంలో హాస్యాస్పదంగా ఉందని పలువురు చర్చించుకుం టున్నారు. అర్హులైన లబ్ధిదారులకు నష్టపోతు న్నారు. ఇది ఇలా ఉంటే ప్రతి ఏడాది జులై ఆగస్టులో యాక్షన్ ప్లాన్ చేసి మార్చి 30 నాటికి అన్ని ప్రక్రియలు పూర్తి చేస్తే మార్చి బడ్జెట్ లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయితది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం రుణాల ప్రక్రియ సవ్యంగా సాగపో యేసరికి రుణాలు మంజూరు చేయడం చాల జాప్యం అవుతుంది.ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి రుణాలు అందజే యాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రాజీవ్ యువ వికాస పథకం కు దరఖాస్తూ గడువు పెంచాలి



రాజీవ్ యువ వికాస పథకం కోసం దరఖాస్తు గడువు చాల తక్కువ ఉన్నది.ధ్రువీకరణ పత్రాలు కోసం తహశీల్దార్ కార్యాలయం ఎదుట గంటల తరబడి పడిగాపులు కాసిన పత్రాలు అందటం లేదు. గడువు పెంచి,ఇప్పటికైనా ప్రభుత్వం కనీసం రాజీవ్ యువ వికాస పథకం ద్వారానైనా అర్హులైన వారికి రుణాల ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు రుణం అందజేయాలి.

(ఆరూరి కుమార్ వరంగల్)

యువత కోసం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



ఎలక్షన్ మేనిఫెస్టో లో ముందు వరుసల్లో ఉండే ప్రధానమైన హామీ నిరుద్యోగ యువత సంక్షేమం కు సంబంధించినవి, ముందు వరుసలో ఉంటాయి. కానీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. గత ప్రభుత్వాలు ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన నిధులు దళిత బంధు నిధులు కాళేశ్వరం హుస్సేన్ సాగర్ అభివద్ధి మిషన్ భగీరథ పనులకు మళ్ళించారు. అప్పటినుంచి దళితుల సంక్షేమం కుంటుపడింది.

(కొంగరి వరుణ్ మండి బజార్)



ఘనంగా ఉగాది వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్ని గ్రామాల్లో ఉగాది పర్వదినం సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఉదయమే లేచి తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి తమ తమ ఇళ్ళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉగాది పచ్చడి,భక్షాలు చేసుకుని ఇష్టంగా స్వీకరించారు. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆనంద సాగరం తేలియాడారు. అలాగే రైతులు ఏరువాక లో బాగంగా రైతులు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి ఆనవాయితీగా కొత్త పనులకు శ్రీకారం చుట్టారు.అనంతరం ఆయా గ్రామాల్లో సాయంత్రం వేళల్లో పురోహితుల ఆధ్వర్యం లో పంచాంగ శ్రవణం ద్వారా తమ తమ రాశి ఫలాలను గురించి అడిగి తెలుసుకున్నారు.మండలం లోని చింత నెక్కొండ లో పురోహితులు రాంబాబు తో పంచాంగ శ్రవణం నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,నాయకులు చలపతి రావు,మాజీ ఉప సర్పంచ్ దేవేందర్,స్థానికులు సుధీర్ రావు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని యావత్ తెలంగాణ రాష్ట్ర ముస్లిం లు అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదివారం ఆకాంక్షించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాదితో ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలి

తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివద్ధికి దోహదపడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆకాంక్షించారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ది పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి అని అభిలాషించారు. ఈ శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలో సమద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని ఎమ్మెల్యే దేవున్ని కోరుకున్నారు.



దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి సీతారాములవారి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన రిపోర్టర్ చెడుపాక పోలు రాజు రూ.. 10,116రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నాగభూషణం మృతి విద్యారంగానికి తీరని లోటు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పెద్దోజు నాగభూషణం అకాల మరణం విద్యారంగానికి తీరనిలోటని టిపిటిఎఫ్ నాయకులు అన్నారు. ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పెద్దోజు నాగభూషణం ఆదివారం మరణించగా టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ నాయకులు నాగభూషణం పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నరసింహరెడ్డి టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లంకొండ రమేష్ లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఏపీటీఎఫ్‌ను తెలంగాణ ప్రాంతంలో విస్తరించేందుకు నాగభూషణం ఎంతో కషి చేశారని గుర్తు చేశారు. విద్యారంగానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నాగభూషణం చేసిన సేవలు మరవలేనివి, ఆయన అకాల మరణం టిపిటిఎఫ్‌కు తీరనిలోటని అన్నారు. నాగభూషణంకు నివాళులు అర్పించిన వారిలో టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి పూర్ణచందర్, వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఆకుల కుమారస్వామి ఉపాధ్యాయ దర్శిని పూర్వ సంపాదకులు బైరి స్వామి మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు కోటేశ్వర్ కళాకారులు నలిగంటి పాల్, తీగల రవి, తదితరులు ఉన్నారు.

పరకాలలో 'బయో' మందుల దందా..?

పటింపులేని వ్యవసాయ శాఖాధికారులు..!

ఇష్టారాజ్యాంగం వ్యవహరిస్తున్న ఫర్టిలైజర్ల నిర్వాహకులు

నవతెలంగాణ-పరకాల

పరకాల కేంద్రంగా 'బయో' మందుల అమ్మకాల దందా విచ్చల విడిగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకుంటున్న ఈ బయోమందులకు ఎలాంటి వ్యవసాయ శాఖ అనుమతులు లేక పోవడం గమనార్హం. ఈ బయో మందుల మూలంగా వ్యవసాయ భూముల్లో భుసారం తగ్గిపోవడంతో పాటు తద్వారా ఉత్పత్తి అయిన పంటలను తిన్న ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. మరోవైపు పంటనష్టం కూడా వాటిల్లడం జరుగుతున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లాభార్జనే ధ్యేయంగా పలువురు ఫర్టిలైజర్స్ యజమానులు పరకాల కేంద్రంగా ఈ దందాను కొనసాగస్తున్నారనేది ఇక్కడ బహిరంగ రహస్యంగా మారింది. రైతుల బలహీనత ఆసర చేసుకొని సాగుతున్న ఈ దందా వెనుకాల పెద్ద నెట్వర్కే ఉందనేది సమాచారం. ఈ వ్యవహారంపై వ్యవసాయ శాఖ అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఇష్ట రాజ్యాంగా బయోమందుల అమ్మకాలు జరుపుతున్న ఫర్టిలైజర్స్ పట్ల దష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని పరకాల ప్రాంత రైతులు కోరుతున్నారు.



ముస్లిం సోదరులకు 'కడియం' రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు వరకు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్నిరూపుమాపే గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని అన్నారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్నిరూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని వెల్లడించారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతత్వ గుణాలను పంచుతుందని తెలియజేసారు.గంగా జమున తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు .ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కతి మనదని అన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్షించారు. మరో సారి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరిమణులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్మా త్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. లౌకిక వాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, అల్లా దీవెనలు పొందాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ఆకాంక్షించారు.






అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఫర్నీచర్

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ ములుగు రోడ్డులో అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఫుర్నిచార్ సంఘటనా స్థలాన్ని పరిశీలిఎస్తున్న వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిహన్మకొండ ములుగు రోడ్డులో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 5 ఫుర్నిచర్ షాపులు పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి సంఘటన పూర్వాపరాలు తెలుసుకున్నారు.ఈ అగ్ని ప్రమాదంలో మిషనరీ టేకు కర్రలు పూర్తిగా కాలిపోయాయి. సుమారు కోటిన్నర నష్టం జరిగిందని, ఈ సంఘటనతో ఆర్థికంగా నష్టపోయామని జీవనోపాది కోల్పోయామని ఎం.ఎల్.ఏ. తమ గోడును వినిపించారు.ఈ సంఘటన వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం తరపునన ఆర్థిక సహాయం అందించడానికి కషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ కుమార్, జక్కుల రవీందర్ యాదవ్, కాజిపేట తహసిల్దార్ భావ్ సింగ్, నాయకులు మాడిశెట్టి రాజ్ కుమార్, గన్నారపు కమల్, పి. సదానందం, గద్దల శివ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, నాగ సోమేశ్వర్ పాల్గొన్నారు.



విశ్వవసు నామ పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-ఐనవోలు

మల్లికార్జున స్వామి దేవస్థానం నందు విశ్వవసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నూతన వస్త్రాలంకరణ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, బిల్వార్చన, మహనివేదన, నీరాజన, మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణ ఐనవోలు మధుకర్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,మధు శర్మ, భాను ప్రసాద్, నరేష్ శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి గ్రామస్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



ముస్లింసోదరులకు కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రంజాన్ పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా ముస్లీం సోదర సోదరీ మనులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సహోదరులందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను నింపాలని కలెక్టర్ అభిలాషించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ముస్లీం సహోదరులందరూ నిష్టతో తమ ఆరాధ్య దైవాన్ని ఆరాదీస్తు ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని ఇది వారి ఉపవాస దీక్షలకు ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

శాంతి సహనానికి ప్రతీక రంజాన్

జకాత్ ..ఫిత్రా

ఉపవాస వ్రతం

ఇఫ్తార్ విందు రంజాన్ పండుగ విశిష్టత

నేడే రంజాన్

నవతెలంగాణ-ఆత్మకూరు

పండుగలు మన జీవన స్రవంతిలో భాగం ఇవి మన జాతీయత సాంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి. ఏ మతానికి సంబంధించిన పండుగ అయిన సరే వారి వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. మానవాళికి హితాన్ని బోధించే పండగ ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవులకి అందిస్తుంది. చంద్ర మాసాన్ని అనుసరించి ముస్లింల ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం తొమ్మిదో నెల రంజాన్ దీనికి ప్రధాన కారణం పవిత్ర ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఆవిర్భవించడమే క్రమ శిక్షణ, దాతృత్వాల కలయికే "రంజాన్ పండుగ". రంజాన్ నెలలోని ప్రత్యేకతలు రంజాన్ పేరు వినగానే అందరికీ సేమీయా, షేర్ కుర్మాలు గుర్తుకొస్తాయి. పట్టణవాసులైతే దీంతోపాటు హలీం, హరీష్ లాంటి వంటకాలు నోరూరిస్తాయి. ఈ పండుగను ముస్లింలు అంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవడానికి కారణం ఇది ఒక్కరోజు పండుగ కాదు. నెల రోజులు నియమంగా జరుపుకునే ముగింపు ముగింపు ఉత్సవం. నెల రోజులు ముస్లిం ఇళ్లలో విధులన్నీ సేమియా, షేర్ కుర్మా ,బగారా, బిర్యాని గుమగుమలతో అత్తరు పరిమళాలతో అలయి బలయి చెప్పుకుంటూ ఉల్లాసపర వల్ల హడావిడితో అలలారుతుంటాయి. షహరి, ఇఫ్తార్ సందడితో నిత్య నూతనంగా కొత్త శోభతో మసీదులన్నీ కిటికీటలాడుతాయి. హిందూ, ముస్లిం మధ్య ప్రేమా వ్రతాన్ని చిలకరిస్తూ సేవాభావాన్ని పంచుతుంటాయి. విశ్వాసులందరూ పవిత్ర గ్రంథ పారాయణంలో తరావీ నమాజులో తన్మయ తన్మయత్వంలో ఓలలాడుతుంటారు. ఇలాంటి అనుభూతులు, ఆనందాలు, అహ్లాదాల, సమ్మేళనమే పండుగ అనడం సమంజసం.

శాంతి
సహనానికి ప్రతీక రంజాన్
షవ్వాల్ నెల రోజులు కఠోర ఉపవాస దీక్షలు అనంతరం చేసుకునే పండుగ ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) శాంతి సహనానికి ప్రత్యేకంగా ఈ పండుగ నిలుస్తుంది. మానవులకు ప్రత్యక్షంగా పరోక్షంగా వ్యక్తిగతంగా సామూహికంగా ఏమైనా మేలు జరిగినప్పుడు వారి అంతరంగాల్లోంచి ఆనందం వెల్లడవుతుంది. ఇలా చాలా సహజమైన విషయం అలాంటి మానవ సహజ భావోద్వేగ ప్రత్యక్ష ప్రతిస్పందన ప్రతిరూపమే పండుగలు పబ్బాలు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే "ఈదుల్ పిత్ర్" పర్వదినం కూడా అలాంటి భావోద్వేగాలు ఆనంద తరంగాల ప్రతిస్పందన ప్రత్యక్ష ప్రతిరూపమే ఈ పండుగకు ప్రత్యేకంగా తయారుచేసిన తీపి వంటకాలను తమ హిందూ ముస్లింలు క్రైస్తవ సిక్కు సోదరులు కషి చూపించి తమ ఆనందాన్ని వారితో పంచుకుంటారు. ఈద్ ముబారక్ అంటూ పర్వదిన శుభాకాంక్షలు తెలుపు కుంటారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగ మానవుల అత్యున్నత మానవ విలువల పరస్పర ప్రేమానురాగాలు పెంపొందిస్తుంది. పరోపకార గుణాన్ని సహనం త్యాగం కరుణ సానుభూతి భావాలను ప్రోగు చేసి సమాజంలో మానవత్వం సోదర భావం సామరస్యం వాతావరణ సజిస్తుంది. కనుక రంజాన్ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని మత గురువులు బోధిస్తారు .నెలరోజుల క్రితం శిక్షణ ప్రభావం జీవితంలో ప్రతి ఫలించాలి. యావత్ ప్రపంచ సుఖ సంతోషాలతో సురక్షితంగా ఉండాలని ముస్లిం సమాజం కోరుకుంటుంది. రంజాన్ పండుగ నాడు ముస్లింలు కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు ధరించి. చిన్న పెద్ద వారంతా కలిసి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ సామూహిక ప్రార్థనలు జరుపుకుంటారు. అనంతరం ఒకరికి ఆలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపు కుంటారు.



జకాత్ ఫిత్రా

రంజాన్ నెలలో అత్యధిక దానధర్మాలు చేయడం ఈ పండుగ సంపన్నులు రంజాన్ నెలలో జకాత్ ఆచరించాలని కురాన్ బోధిస్తుంది ఆస్తుల నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు దీని ప్రకారం ప్రతి ధనవంతుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 25శాతం చొప్పున ధన, వస్తు కానుకలను ఏమైనా నిరుపేదలకు దానంగా ఇస్తారు పేదవారు అందరితోపాటు పండుగను జరుపుకోవడానికి సంతోషంలో పాలుపంచుకోవడానికి జకాత్ ఉపయోగపడుతుంది. జకాత్‌తో పాటు ఫిత్రా దానికి కూడా రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. మూడు పూటలు తిండికి ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవాడు ఎంతో మంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు పేదవారికి పండుగ సందర్భంలో వారికి దానం చేయాలని ఇస్లాం మతం ఉద్భవిస్తుంది. దీనినే చిత్ర దానం అని పిలుస్తారు ఉపవాస వ్రతాలు విజయవంతంగా ముగిసినందుకు ఖురాన్ పట్ల కతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రా దానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రా దానం లో 50 గ్రాములు తక్కువ రెండు కిలోల గోధుమలను గాని దానికి సమానమైన ఇతర ఆహార ధాన్యాలను గాని, దానికి సమానమైన ధనాన్ని గాని, పేదలకు పంచి పెట్టాలి. ఈ దానం కుటుంబాలలోని సభ్యులందరూ తరపున పేదలకు అందజేయాలి. .

ఉపవాస వ్రతం

ఖురాన్ ప్రకారం రంజాన్ నెలలో విధిగా ఆచరించాల్సిన నియమం ఉపవాస వ్రతం పార్సీ బాస లో రోజా అని అంటారు.

సవ్వాల్ ప్రత్యేకం

ఈ విధంగా రంజాన్ నెల అంతా పవిత్ర కార్యక్రమాల్లో ముగుస్తూనే సవ్వాల్ నెలవంక ప్రత్యక్షమవుతుంది. ఈ నెలవంక దర్శనమిస్తేనే ముస్లిం సోదరులు ఉపవాసాన్ని విరమిస్తారు. ఆ మరుసటి రోజు రంజాన్ పండుగను జరుపుకుంటారు. నెల మొదటి రోజున జరుపుకునే రంజాన్ పండుగను ఈద్-ఉల్-ఫితర్ అని అంటారు.

ఇఫ్తార్ విందు

పేద ధనిక తారతమ్యం లేకుండా సహదయంతో సద్భావనతో ఆలింగనం చేసుకుంటారు. దీంతో ద్వేషాలన్నీ సమసి, ప్రేమ పూరిత సోదర భావం ఇనుమడిస్తుంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్నేహంతో చేసిన ఖీర్ ఒకరిని ఒకరు తినిపించు కుంటారు. ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కలిసి పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న మత వైషమ్యాలు తొలగించి , ఐక్యంగా ముందుకు సాగే ధైర్యాన్ని ఇస్తుంది.

భద్రకాళీ దేవాలయంలో ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆదివారం ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు హనుమకొండ నగరంలోని భద్రాఖాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు.ఈ స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో నూతన అభివద్ధి సాధించాలని, హనుమకొండ జిల్లా ప్రజలందరూ కూడా అష్టైశ్వర్యలతో సుఖంగా ఉండాలని కోరుకున్నారు.హనుమకొండ జిల్లా ప్రజలకు స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ కుమార్, జక్కుల రవీందర్ యాదవ్, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, నాయకులు మాడిశెట్టి రాజ్ కుమార్, గన్నారపు కమల్, పి. సదానందం, గద్దల శివ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటేషన్‌పై కాజీపేట

రైల్వే డ్రైవర్స్ తరలింపును వెంటనే ఆపివేయాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సీపీఐ(ఎం) మండల ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ఆదివారం కాజీపేటలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ ఉత్తర దక్షిణ భారతదేశాలను కలిపే రైల్వే కూడలిగా ఉన్న ఖాజీపేట రైల్వే జంక్షన్ పై కేంద్ర ప్రభుత్వం వివక్షత పూర్వకంగా వ్యవహరిస్తూ ఈ జంక్షన్ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. గతంలో క్రూ లింక్స్ ను విజయవాడకు తరలించ దలచిన రైల్వే శాఖ ,వివిధ రాజకీయ పార్టీలు, సిపిఎం పార్టీ నిర్వహించిన దశల వారి పోరాటాల ఫలితంగా ఆ తరలింపును విరమించుకున్నారని అన్నారు. నేడు అసిస్టెంట్ రైల్వే డ్రైవర్స్ 150 మందిని విజయవాడకు ట్రాన్స్ఫర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు.క్రమక్రమంగా కాజీపేట రైల్వే జంక్షన్ నుండి వివిధ సెక్షన్లను తరలించి క్రమంగా ఈ జంక్షన్ ప్రాధాన్యతను తగ్గిస్తూ రైల్వే డివిజన్ హెూదా దక్కకుండా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తుందని దీన్ని ప్రజలందరూ గమనించాలని అన్నారు.డిప్యూటేషన్ పై పంపిస్తున్నామని చెబుతూ తరువాత వీరిని అక్కడే శాశ్వతంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తుందని, దీనివలన కాజీపేట జంక్షన్ కు తీవ్రంగా అన్యాయం జరిగి, రైల్వే డివిజన్ హెూదాకు ,అర్హత కోలి పోతుందని అన్నారు.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్షత చూపిస్తుందని, రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని ఇంతవరకు నెరవేర్చకపోవడమే దీనికి ఉదాహరణ అని తెలిపారు. కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాధాన్యతను క్రమంగా తగ్గించే విధంగా కేంద్రం వ్యవహరిస్తుందని దీనివలన తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ చేస్తున్న ఈ కుట్రలకు వ్యతిరేకంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీ, ఎమ్మెల్యేలు కలసికట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. లేనిచో అన్ని వర్గాల ప్రజలను, మేధావులను, విద్యార్థి యువజన, మహిళలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, కారు ఉపేందర్, సంటి రవి, మదన్ తదితరులు పాల్గొన్నారు.



మెపా ఆధ్వర్యంలో తెలుగు ఉగాది వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలుగు ఉగాది నామ విశ్వావసు వేడుకలను హనుమకొండలోని రాష్ట్ర కార్యాలయంలో షెడ్రుసులు కలగలిపిన ఉగాది పచ్చడిని స్వీకరించి, కంకణాలు ధరించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలుగు భాషకు నాంది ముతిరాజ్ ముదిరాజులే అని గత చరిత్ర చెబుతున్నది . అసలైన తెలుగు పండుగ ఉగాదిని ముదిరాజులు జరుపుకోవాలని , తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో మెపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు ఉగాది వేడుకలు నిర్వహించినందుకు అభినందనలు తెలియజేశారు. షడ్రుచులు ఎలాగైతే కలగలిపి తెలుగు ఉగాది పచ్చడను స్వీకరిస్తామో సంఘాలలో కూడా మంచి చెడు కష్టాలు నష్టాలు అన్నిటిని కలగలుపుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్రంలో ఉగాది వేడుకలను నిర్వహించిన మెపా రాష్ట్ర జిల్లా మండల కమిటీ సభ్యులకు కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. రానున్న తెలుగు ఉగాది సంవత్సరంలో ముదిరాజులందరూ ఐక్యత అనురాగాలతో కలిసిమెలిసి జాతి ఐక్యత కోసం కషి చేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బ్యాండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ మంచి చెడులను కలగలుపుతో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని రానున్నకాలంలో జాతి ఐక్యత కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా సహకరిస్తున్న యావత్ ముదిరాజ్ మహిళలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి సింగారపు రామకష్ణ , నీరటి రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్,హనుమకొండ జిల్లా కన్వీనర్ పులి రాజేష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పులి సదానంద, హనుమకొండ జిల్లా బాధ్యులు వాసు శ్రీను,కట్ల విజయ్, ఎలకతుర్తి మండల అధ్యక్షులు బోడ రంజిత్,రాష్ట్ర నాయకులు బర్రెల భాస్కర్, కూతురు రాజు, పిట్టల రమేష్, బండి రాజు,అమ్మగారి శ్యామ్, వినోద్,తండ రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.





రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గోర్ గోలి లంబాడి, బంజారా భాష రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఇటీవల రాష్ట్ర శాసనసభలో చర్చించి ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి బంజారుల పక్షపాతి అని వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రవీందర్ నాయక్ అన్నారు. హనుమకొండలోని అంబెద్కర్ విగ్రహం వద్దఆదివారం సిఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ, టిపిసిసి ఆదివాసి చైర్మన్, తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజవాత్ బెల్లయ్య నాయక్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ గోరుబోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం తెలంగాణ అసెంబ్లీలో చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. భాష హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయమని కొనియాడారు. రాష్ట్రంలో 40 లక్షలు, దేశంలో 15 కోట్ల మంది బంజారాలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బంజారాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సీఎంకు బంజారా సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భానోతు సునీల్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్య తిరుపతి నాయక్, రాథోడ్ పండు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఉగాది వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రము లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. గుడెప్పాడ్ గ్రామం లో రామాలయం లో అర్చకులు ఆరుట్ల కేశవ మూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. మండల కేంద్రము లోని పంచ కూట శివాలయం లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులకు పచ్చడి అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



మాదిగ జాగృతి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని కడారిగూడెంలో మహారాజుల కాలనీలో మాదిగ జాగృతి సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాదిగ జాగృతి సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. కంజర్ల రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా భీమ్ రావు మహారాజు మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర హౌ కన్వీనర్ హాజరై మాదిగల చరిత్ర సంస్కృతి జీవన విధానంపై వివరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మాదిగ మాదిగ ధర్మాన్ని కొనసాగించాలని కుల సంఘంలో సభ్యులుగా చేరి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లాలో ధర్మ మహిళా జాగృతి ఏర్పాటు కోసం సన్నాక సమావేశాన్ని త్వరలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో వరంగల్ జిల్లా కన్వీనర్ దామెర ఉపేందర్, మహారాజ్ జిల్లా నాయకులు మురళీకృష్ణ మహారాజ్, కంజర్ల ఎలిషా మంద అమత, కంజర్ల రేణుక, లక్ష్మీ, ఎలీషా, సువార్త, మాధవి, శ్వేత, రజిత, రాధిక, కొమురయ్య భాస్కర్ మహారాణులు తదితరులు పాల్గొన్నారు.

మంటలు చెలరేగి ఇంటి సామాగ్రి దగ్ధం



నవతెలంగాణ-మహాదేవపూర్

అలాగే మహాముత్తారం మండలం స్తంభంపల్లి(పిపి)కి చెందిన ఎస్సీ, నిరుపేద చంద్రగిరి చిన్నయ్య ఇంటి సామాగ్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. హైఓల్టేజ్ విద్యుత్ సరఫరాతో ఇంట్లో కూలర్ కాలిపోయి మంటలు చెలరేగి ఇంటితోపాటు సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. నగదు రూ.2లక్షలు కూడా కాలిపోయాయి. కూలీనాలి చేసుకుని జీవనం సాగించే చిన్నయ్య ఇల్లు కాలిపోవడంతో కుటుంబం రోడ్డున పడింది. తనకు న్యాయం జరిగేలా చూడాలని స్థానిక మంత్రి, ప్రభుత్వాన్ని బాధితుడు వేడుకుంటున్నాడు.

మంత్రి సీతక్కను కలిసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్



నవతెలంగాణ - ములుగు

ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాఅతీరాజ్, గ్రామీణాభివ ద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ విశ్వసునామ తెలుగు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రికి స్వీట్ తినిపించి జ్ఞాపికను అందించారు.



ఎస్కే బ్రదర్స్ దాతృత్వం

నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సామగ్రి పంపిణీ

నవతెలంగాణ - ములుగు

రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య కుటుంబ సమే తంగా కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఎస్కే బ్రదర్స్ అజీజ్ పాషా, అష్రఫ్ పాషా అన్నారు. ఆదివారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు బి య్యం, నిత్యావసర సరుకులు, రంజాన్ సామాగ్రిని అందజేసిన ఎస్కే బ్రద ర్స్ దాతృత్వాన్ని చాటుకున్నారు. రంజాన్ పండుగ రోజున పేదలు ఇబ్బం దులు పడకూడదనే సదుద్దేశంతో వారి తండ్రి జ్ఞాపకార్థంగా ఎస్ కే బ్రదర్స్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ సామాగ్రిని అందించి సహృద యాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఉంటూ సోదర భావంతో అందరు సామనత్వంతో మెలగాలని అన్నారు, పండుగలు అందరికీ సమానమేనని అజీజ్ పాషా, అష్రఫ్ పాషా అన్నారు, ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి రమేష్, నూనె జగన్, సాద శ్రీనివాస్, బన్ని, తదితరులు పాల్గొన్నారు.

నూతన మసీద్‌లో ఇఫ్తార్ విందు

- **మత సామ్రాస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు**

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామంలోని కొత్తగా నిర్మించిన మసీద్‌లో ముస్లిం సోదరులకు ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. అనం తరం అయిలి మారుతి మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మమ్మద్ ఇర్ఫాన్, మర్రి కృష్ణమూర్తి, బి శ్రీనివాస్, కొంపెల్లి గ్రామ ముస్లింలు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయ చైర్మన్‌గా గోవర్ధన్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాల య చైర్మన్‌గా ఆదివారం తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. ప్రతి ఉగాది పండగ పురస్కరించుకొని నూతన కమిటీని ఎన్నుకుంటారు. ఈ క్ర మంలో మూడోసారి కూడా చైర్మన్ గా తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ను గ్రా మస్తులు కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గోవర్ధన్ ను గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్, వేద మంత్రాలతో స్వాగతం పలికారు.

లక్ష్మి దేవర ఆలయానికి వెండి బహూకరణ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పరిధి ఎస్టీ(నాయకపోడు) కాలనీలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం లక్ష్మీ దేవర ఆలయంలో తాజా మాజీ ఎంపీపీ చింతపల్లి అమల-మలహల్‌రావు దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారికి తమవంతు కానుకగా 5 తులాల వెండితోపాటు, రూ.516 నగదు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎరుకల నాంచారమ్మ జాతరను విజయవంతం చేయాలి : ఎరుకల సంఘం

నవతెలంగాణ-కాళేశ్వరం

ఎరుకల నాంచారమ్మ జాతరను విజయవంతం చేయాలని ఎరుకల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్, జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్యాల రాము అన్నారు. ఆదివారం కాళేశ్వరంలో మహాదేవపూర్ మండల ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసు కున్నారు. ములుగు జిల్లా ఘనంపురం మండలం లో జరిగే ఎరుకల నాంచా రమ్మ జాతరను విజయవంతం చేయడానికి ఎరుకల ప్రజలందరూ పెద్ద ఎత్తున రావాలని కోరారు. ఎరుకల సంఘం రాష్ట్ర,జిల్లా ప్రజలందరూ జాత ర విజయవంతం చేయడానికి రామంజపురం ఎరుకల నాంచారమ్మ జాతర రావాలని కోరారు. మండల ఎరుకల నాయకులు సుల్తాన్ సుధాకర్, సుల్తాన్ సారయ్య శ్రీరామ రమేష్,సుల్తాన్ లడ్డు, దుద్యాల పోషం, సుల్తాన్ తిరుపతి, సుల్తాన్ పున్నం, సుల్తాన్ ప్రభాకర్, కేతుర్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికి రంజాన్ శుభాకాంక్షలు

- **మాజీ జెడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి**

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని అన్ని గ్రామాల్లోని ముస్లిం సోదరులు, ప్రజలందరికి మాజీ జెడ్పిటిసి ఐత కోమల-రాజిరెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పవిత్రమైన నెలగా, త్యాగం, భక్తి, సహనం, మానవతా విలువల ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలు సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని, అందరూ కలిసికట్టుగా సమా జంలో శాంతి, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

ఉగాది వేడుకలకు హాజరై...

మంత్రి శ్రీధర్‌బాబు సాగుబాటు



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం ఆయన స్వగ్రామం కాటా రం మండలం ధన్వాడ గ్రామంలో ఉగాది వేడుకలకు హాజరయ్యారు. శ్రీదత్తాత్రే య ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఉగాది పచ్చడి స్వీ కరించారు. ఎద్దులకు, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని ని యోజకవర్గం, భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలతోపాటు యావత్ తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంటలు సమృద్ధిగా పండాలని,ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో ఎడ్లకు పూజలు నిర్వహించి, వ్యవసాయ క్షేత్రంలో సాగుబాటు కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలే వరించాలి

- **కవులు, కళాకారులు సమాజాన్ని చైతన్యం చేయాలి**
- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



నవతెలంగాణ-భూపాలపల్లి

శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి విజయా లే వరించాలని కవులు, కళాకారులు సమాజాన్ని చైతన్యం చేయాలని, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారంఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాల అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి శ్రీ వివేకా నంద సేవాసమితి కన్వీనర్ కొలుగూరి సంజీవరావు అధ్యక్షత వహించగా ప్రము ఖ హాస్యనటుడు ఆర్ఎస్ నందతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజర య్యారు.



ముందుగా ఎమ్మెల్యేకు నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అనం తరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థుల న ృత్యాలు బాగా ఆకర్షించాయి. కవులు, కళాకారులకు పురస్కారాలను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కవులు, కళాకారులు తమ నైపు ణ్యంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో కవులు కళాకారుల పాత్ర వెలకట్టలేనిదని గుర్తు చేశారు. సంజీవరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. మళ్లీ ఉగాది నాటికి ఉగాది పురస్కారాలు కవులు కళాకారులతో పెద్ద ఎత్తున నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలకు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కోరా రు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు సరిపడా సాగునీరు అంది పంటలు సంవ ృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ హాస్యనటుడు ఆర్ ఎస్ నందా మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ప్రతిరోజు 15 నిమిషాలు మనసారా నవ్వాలని సూచించారు. డబ్బు ధనం ఎంత ఉన్న ఆరోగ్యం లేకుంటే అంతా శూన్యమని అన్నారు. మీ ఆరోగ్యాలు బాగుండాలనే లక్ష్యంతో తను కామెడీ షోలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వివి ధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన కవులు, కళాకారులకు ఎమ్మెల్యే ప్రశంస పత్రాలు మెమెంటాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చై ర్మన్ నాయినేని సంపత్‌రావు, జెబిడి సొసైటీ అధ్యక్షులు సిరికొండ తిరుపతి రావు, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, బట్టు కర్ణాకర్, దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ లతోపాటు జిల్లాలోని కవులు కళాకారులు, న ృత్యకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

- **తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు**



నవతెలంగాణ -తాడ్వాయి

ఈనెల ఏప్రిల్ 12,13,14- 2025 తేదీలలో కొమరం భీం జిల్లా కెరమెరి మండలంలోని జోడెన్ ఘాట్‌లో జరగబోయే ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర మహాసభలను విజయవంతం ఆదివాసి హక్కుల పోరాడు సమితి తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద తుడుం దెబ్బ మండల అధ్య క్షుడు మోకాళ్ళ వెంకటేష్ అధ్యక్షతన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుడుం దెబ్బ ఆదివాసీల అభివ ద్ధి కోసం గతంలో గతం లో ఏ విధులు నిర్వర్తించిందో, భవిష్యత్తులో ఏం పనులు చేయాలో చర్చించినట్లు తెలిపారు. ఏజెన్సీలో ఆదివాసీల అభివ ద్ధి గురించి క షి చేయాలని పిలుపుని చ్చారు. కనుక తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు ఆదివాసీ నాయకులు, ఆదివాసి మేధావులు మహిళలు దెబ్బ నాయకులు అందరు హాజరై మహాసభలు విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా నాయకరాలు రేగా కళ్యాణి, తాటి శ్రీజ, మండల నాయకులు మోకాళ్ళ వెంకటేష్, తాటి నరేష్, బంగారు సాంబయ్య,రేగా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డు లేనివారికి అవకాశం కల్పించాలి

- **ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్**
- **కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్**

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకంలో రేషన్ కార్డులు లేని నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో మాట్లాడారు పథకంలో అవసరమైన మా ర్పులు, చేర్పులు చేపట్టి, అర్హులైన నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ పథకానికి ఏప్రిల్ 5న చివరి గడువు ఉండగా మరో 15 రోజులు పొ డిగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకానికి యువతీ యువకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రక టించడంతో దరఖాస్తుదారులు కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు మీసేవ కేంద్రా లలో ఆలస్యం అవుతున్న దృష్ట్యా ప్రభుత్వం మరో పదిహేను రోజులు గడువును పొడిగించాలని కోరారు. భూపాలపల్లి కన్వీనర్ ముత్తోజు వేనాచారి ఉన్నారు.

పండగ పూట విషాదం...

చెరువు మత్తడిలో పడి యువకుడి మృతి



నవతెలంగాణ-గణపురం

ఉగాది పండగ పూట విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపి సరదాగా స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వచ్చి అందులో మునిగి మృతిచెందిన సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే... మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వెల్దండి విజయ్(26) హైదరాబాదులోని ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉగాది పండుగ సందర్భంగా స్వగ్రా మం చెల్పూర్‌కు వచ్చాడు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన విజయ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి గణప సముద్రం మత్తడి వద్దకు వచ్చారు. ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మతి చెందాడు. అక్కడే ఉన్న తోటి స్నేహితులు విజయ్ కోసం వెతకగా అప్పటికే మ తి చెందాడు. గణపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై రేఖ అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని విజయ్ మతదేహాన్ని బయటకు తీశారు. మతుడి తండ్రి బీక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి తరలించారు.

కోటగుళ్లలో గోమాతలకు పూజలు



నవతెలంగాణ-గణపురం

ఉగాది పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్ర సాదాలను అందజేశారు.

శ్రీ ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో



నవతెలంగాణ-గణపురం

ఉగాది పర్వదిన సందర్భంగా ధర్మారావుపేట గ్రామదేవతలు బొడ్రాయి భూలక్ష్మి మహాలక్ష్మితోపాటు పోచమ్మ తల్లి పోతారాజులకు నూతన వస్త్రాలతో పాటు దూప దీప నైవేద్యలు ఆలయ అర్చకులు లంక కిషన్ శర్మ చేతుల మీదుగా అందించారాని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దూలం శంకర్, ఆకుల దామోదర్, బెనికి రాజేందర్, సింగం రాజవిరు, ఆరెందాల శంకరయ్య, రాజోజ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ కేంద్రం ప్రారంభం

- **పాల్గొన్న రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

కాటారం మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి 62 సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డారు. ఆధునిక సమాజంలో సీసీ కెమెరాలు పాత్ర ముఖ్యమైనదని,ప్రభుత్వ ప్రై వేటు ఆఫీసులు, గృహాల్లో సీసీ కెమెరాల వాడకం తప్పనిసరిగా అయిందన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవ గాహన కల్పిస్తూ ప్రతి పంచాయతీలో ప్రజల బాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. 100 పోలీసుల పని ఒక సీసీ కెమెరా చేస్తుం దన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉంటూ డ్రగ్, మత్తు సేవించే వా రిపై, బెట్టింగ్‌లు, ఇసుక లారీల అతివేగంపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశిం చారు. శాంతిభద్రతల విషయంలో వెనకాడే ప్రసక్తి లేదని సూచించారు. కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై పోలీస్ శాఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జునరావు, ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది వేడుకలు

- **ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ప్రత్యేక పూజలు**

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఉగాది వేడు కలను ఆదివారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులతో దేవాలయానికి చేరుకొని ప్రత్యేక అర్చనలు, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ ప్రత్యేక పూజలు చేసి వారిని శేషవస్త్రాలతో దంప తులను సత్కరించారు. అనంతరం మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ కాకులమర్రి చక్రదర్‌రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన ఉగాది పచ్చడిన అర్చకులు భక్తులకు పంపిణీ చేశారు. మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ, సభ్యులు కత్తెర శ్రీనివాస్, లొటపెటల రాజేష్, భిక్షపతి, గాడిచర్ల సాంబయ్య, పెండ్యాల సంతోష్, బాల్య ప్రసాద్, వేణుగోపాల్ లాహెూటి, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణమహోత్సవానికి పందిరి పూజ

మండల కేంద్రంలోని రామాలయంలో ఏప్రిల్ 6వ తేదీన శ్రీసీతారాముల కల్యాణ ఉండడంతో పచ్చని పందిరి మహూర్త కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ, ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ నిర్వహిం చారు. పాలకర్రకు కుంకుమ, పసుపుతో అలంకరించి కంకణాలను కట్టి కల్యాణ వేడుకల పందిర్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయంలో స్వామివారిని కల్యాణంలో తిలకించేందుకు వచ్చే భక్తులకు చలువ పందిర్లను వేయనున్నట్లు ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో గడదాసు శివ, పిట్టల శివ, గార మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగుంట గ్రామంలో పంచాంగ శ్రవణం



నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని శ్రీ సీతారామ ప్రసన్నాం జనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పరిష్కరించుకొని అంగరంగ వైభవంగా పంచాంగ శ్రవణంను పురోహితులు ముదుంబై వంశీ కృష్ణ మాచార్యులు నిర్వహించారు. పంచాంగ శ్రవణం గొప్పతనంను వివరించారు. గ్రామ పెద్దలు మందల వెంకట రమణ రెడ్డి,గుడి కమిటీ చైర్మెన్ మందల మధు కర్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్,రెడ్డి సంఘం అధ్యక్షులు పులి మధుసూదన్ రెడ్డి,గుడి కమిటీ సభ్యులు మందల ప్రభాకర్ రెడ్డి, పిన్‌రెడ్డి సంజీవరెడ్డి, పెంచాల దీపక్, ఆర్యవైశ్య సభ్యులు కొము రవెల్లి కోటి, కొమురవెల్లి శ్రీను,అంజన్న మాలధారణ స్వాముల గురు స్వాములు నాగుల రవి, రామగిరి శ్రీనివాస్, భూక్యా రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది



నవతెలంగాణ-గోవిందరావుపేట

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలను మండల వ్యా ప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోవిందరావుపేట, చలువాయి, పస్రా దుంపలగూడెంలో ఆయా గ్రామీణ ప్రాంతాల పేద పండితులు అయ్యవార్లు పంచాంగ శ్రవణం ప్రజలకు చదివి వినిపించారు. ప్రజలు సమీపంలోని దేవా లయాలకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తా యని, రైతులు సంతోషంగా ఉంటారని పండితులు తెలిపారు.

కొడిశల ఆదివాసి గ్రామంలో...



నవతెలంగాణ -తాడ్వాయి

మండల వ్యాప్తంగా, మండల కేంద్రంలో, కాటాపూర్, బీరెల్లి, రంగాపూర్, మేడారం, నార్లాపూర్, కొడిశల, బందాల 18 గ్రామ పంచాయతీలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. లింగాల గ్రామపంచాయతీ పరిధి కొడిశల హాస్టల్ కాలనీ లో ప్రత్యేకంగా ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఆ గ్రామాల్లో పేద బ్రాహ్మణుల పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. స్థానిక ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీమల్లికార్జునస్వామికి బోనాలు సమర్పణ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలో రజక కులస్తులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామికి సాంప్రదాయబద్ధంగా బోనాలు చేసి రజకులు స్వామివారికి తమ మొక్కులను సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో కులస్తులు ఏదునూరి వీరయ్య, చిన్న వీరయ్య, సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించండి

- సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి నరేందర్

నవతెలంగాణ-జనగామ



హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తుంటే అక్రమంగా విద్యార్థులపై లాఠీ ఛార్జి చేసి అరెస్ట్ చేయడం ప్రజలు ప్రజాసామిక వాదులు విద్యార్థి, మేధావులు తీవ్రంగా ఖండించాలని సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ కోరారు. సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు తమ భూములను రక్షించేందుకు ఆదివారం విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాటి చార్జి చేసి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై ఉక్కుపాదం మోపడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన ప్రభుత్వం వేలంపాటలో అమ్మి వేయడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఈఘటనలను ప్రజాసామికవాదులు మేధావులు ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు.



ఈద్ ముబారక్

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, నెల రోజుల పాటు ముస్లిం సోదరి సోదరమనులు కఠినమైన నియమ నిష్టలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాన్ని కొనసాగిస్తారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగని పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరీమనులు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాక్షించారు.

శ్రీహనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రంలోని శ్రీహనుమాన్ దేవాలయం ఆవరణలో ఉగాది పండుగను పురస్కరించుకొని వేద పండితతులు తెలుగు సంవత్సరాది పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఉమామహేశ్వర్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా సంవత్సరాది కాలం జరగబోయేటి జరిగేటటువంటి ప్రకృతి, వికృతి, రాశులు, నక్షత్రాలు ప్రభావాల వల్ల జరిగే లాభనష్టాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భిక్షపతి మల్లేశం, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, యాదగిరి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంలో ఉగాది పచ్చడి పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద తెలుగు నూతన సంవత్సరం శుభ సందర్భంగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కుమార్, శ్రీశైలం, సురేష్, ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

- అత్యవసరం అయితేనే బయట తిరగాలి
- సరిపడా నీరు తాగాలి, రక్షణ చర్యలు తీసుకోవాలి
- చిన్నారులు, వృద్ధులు వడదెబ్బ బారిన పడే ప్రమాదం
- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత

నవతెలంగాణ-తొర్రూర్



మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత సూచించారు. వడదెబ్బ, వేసవి జాగ్రత్తలు తదితర అంశాలపై ఆదివారం 'నవ తెలంగాణ' తో మాట్లాడారు. మానవ శరీరం 37డిగ్రీల ఉష్ణోగ్రత వరకు తట్టుకోగలుగుతుందని తెలిపారు. ఉపాధి, వ్యవసాయ తదితర ఆరుబయట పనులు ఉదయం 6 గంటల నుంచి 9:30 వరకు, సాయంత్రం 4:30 నుంచి 6:30 గంటల వరకు చేసుకోవాలని సూచించారు. రసాయనాలతో తయారుచేసిన శీతల పానీయాలు తాగొద్దని, మజ్జిగ, అంబలి, స్వచ్ఛమైన నీరు ఎక్కువగా తాగడంతో వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చునని వివరించారు. పండ్ల రసాలు, నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలని, ఎండకు బయట తిరగాల్సి వస్తే తలకు టోపీ గాని, తెల్లని వస్త్రం గాని ధరించాలని సూచించారు. ఎండలో తిరిగినప్పుడు చెమట ఎక్కువగా వచ్చి శరీరంలో నీటి శాతం తగ్గిపోవడంతో పాటు లవణాల శాతం క్షీణిస్తుందని, కళ్ళు తిరగడం, ఒంట్లో సత్తువ తగ్గినట్లు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను నీటితో కలిపి గాని, గ్లాస్ నీటిలో చిటికెడు ఉప్పు, చక్కెర కలిపి తాగాలన్నారు.

పిల్లలు, వృద్ధులు బయట తిరుగువద్దు

చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండలో తిరిగితే త్వరగా వెడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని, బయటకు వెళ్లాల్సి వస్తే తలపై వస్త్రం ధరించడంతోపాటు వాటర్ బాటిల్, అంబలి వెంట తీసుకువెళ్లాలని సూచించారు. పిల్లలు రెండు నుంచి మూడు లీటర్లు, పెద్దలు మూడు నుంచి ఐదు లీటర్ల నీరు ప్రతిరోజు తప్పక తీసుకోవాలని, వేసవి ముగిసే వరకు మాంసకృత్తులు తక్కువ తీసుకోవడం మంచిదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవిలో పిల్లలు, వృద్ధులు నిమ్మ పండ్ల రసాలు, మజ్జిగ, పెరుగు లాంటివి తీసుకోవాలన్నారు. కూరల్లో వేపుళ్ళు తినడం తగ్గించాలన్నారు. ఎండలో బయట తిరగరాదన్నారు. ఫ్రిడ్జ్ నీటికి బదులు మట్టి కుండలోని నీళ్లు తాగేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఎక్కువసేపు బయట తిరిగి ఇంటికి రాగానే వెంటనే అత్యధిక చల్లగా ఉండే ఫ్రిడ్జ్ నీటిని తాగడం మంచిది కాదని తెలిపారు. వేసవిలో తీసుకునే జాగ్రత్తలపై మండల స్థాయిలో టాస్క్ ఫోర్సు మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలలో సమావేశాలు నిర్వహించాలని, ఎండ దెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మార్వో, ఎంపీడీవోలకు సమావేశంలో సూచించామన్నారు. కరువు పనులు చేసే మహిళల వద్దకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందేలా చూడాలని తెలిపారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాలి





- ఘనంగా ఉగాది వేడుకలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాంగ శ్రవణం
- ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం పాలకుర్తితో పాటు మండలంలోని ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. షడ్రుచులతో పచ్చడి తయారీ చేసుకుని ఉగాది వేడుకలను సందడిగా జరుపుకున్నారు. శ్రీవిశ్వ వసు నామ తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి లు పాల్గొని రాశి ఫలాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ శ్రీ విశ్వవసునామ తెలుగు సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలుగు సంవత్సరం ఉగాది దోహదపడుతుందన్నారు. మంచి వర్షాలతో, పాడిపంటలతో రైతుల్లో నూతన ఉత్తేజం కలగాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆశలతో ముందుకు సాగాలని సూచించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమానికి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు షడ్రుచులతో తయారుచేసిన పచ్చడి, భక్షాలను అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, పంచాంగ కర్త దేవగిరి లక్ష్మన్న మత్తగజం నాగరాజు రచించిన పంచాంగాన్ని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిలు ఆవిష్కరించారు. శ్రీ విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వరాలయం, శ్రీ ఓంకారేశ్వరాలయంతో పాటు మండలంలోని గ్రామాల్లో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి రాశి ఫలాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు గిరగని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.సలీం, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి మాజీ అధ్యక్షులు వర్రె వెంకన్న, జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, నాయకులు బండిపెళ్లి మనమ్మ, బిర్రు సోమేశ్వర్, బోనగిరి సాగర్, క్రాంతిలతోపాటు నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది పర్వదినోత్సవం...

నవతెలంగాణ-జనగామ

తెలుగు సంవత్సర శుభ సూచికగా ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటిల్లిపాదిని శుభ్రం చేసుకుని ఇంటి దైవాన్ని పూజించుకొని భక్ష , సడురుషులతో కూడిన పచ్చడను సేవించారు. పట్టణంలోని బాణాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నల్లవర్తుల కృష్ణమాచారి పంచాంగ శ్రవణాన్ని బోధించారు. అలాగే పట్టణంలోని పలు దేవాలయాలలో ఈ విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలు సిద్ధించి, సకాలంలో వర్షాలు కురిసి, సాగునీరు సమృద్ధిగా లభించి, పాడిపంటలు సమృద్ధిగా పండాలి. రైతన్నలు, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యంతో, అష్టఐశ్వర్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటూ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని కోరుకున్నారు.

ఉగాది పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కళ్యాణ మంటపంలో ఉగాది పంచాంగ పుస్తకం ఆవిష్కరించారు. నూతన సంవత్సర ఉగాది పండుగ వేడుకలు నిర్వహించారు. వేద పండితులు అయినవోలు కృష్ణమూర్తి శర్మచే పంచాంగ శ్రవణం, రంజిత్ డాన్స్ అకాడమీ నర్సంపేట వారిచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి నూతన పంచాంగ పుస్తకం ఆవిష్కరణ చేయగా వేద పండితులు 'విశ్వాస వసునామ' సంవత్సర చైత్ర శుద్ధ జ్యోతిష్యం పూర్తి అవగాహనతో వివరించగా భక్తులు తమ తమ నామ గోత్రలచే పంచాంగ భవిష్యత్తు వివరణ తెలుసుకోగా తెలుగు సంవత్సర సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పబ్బ రమేష్, తోట బాల భాస్కర్ గుప్తా , వంగేటి గోవర్ధన్ గర్నెపల్లి కృష్ణమూర్తి, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, గర్రెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, రాయపూడి హరికృష్ణ, మాదారపు చంద్రశేఖర్, చకిలం కృష్ణమూర్తి రామేశ్వరయ్య, దొడ్డ రవీందర్, అనంతుల రామనారాయణ, ఆర్య వైశ్య సభ్యులు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయంలో.. సబ్ కోర్టు జడ్జి పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఆదివారం పాలకుర్తిలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జనగామ సబ్ కోర్టు జడ్జి సందీప కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కోర్టు జడ్జి సందీప మాట్లాడుతూ శ్రీ విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం లో ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ లను జడ్జి సందీప పండిత సన్మానం నిర్వహించి అభినందించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



కొమ్మాల లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు

నవతెలంగాణ-నర్సంపేట

గీసుకొండ మండలంలోని ప్రసిద్ధి చెందిన శ్రీకొమ్మాల లక్ష్మినర్సింహస్వామి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు ఉగాది పర్వదినాన ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మహదాశీర్వచనాన్ని అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కవులు, కళాకారులకు నిలయం పాలకుర్తి

- మాజీ సైనిక వైద్యాధికారి కల్నల్ భిక్షపతి
- బమ్మెర వాసి భుజేందర్‌కు ఉగాది పురస్కారం

నవతెలంగాణ-పాలకుర్తి



కవులు, కళాకారులకు, మేధావులకు పాలకుర్తి నిలయంగా మారిందని మాజీ సైనిక వైద్యాధికారి కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. తెలుగు సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఆదివారం జనగామలో గల విజయ వేడుకల మందిరంలో మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కవి, కళాకారుడు మాన్యపు భుజేంధర్‌ను ఉగాది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కల్నల్ మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ సోమన, పోతన, వాల్మీకి మహర్షి లాంటి గొప్ప సాహితీమూర్తులను కన్న నేల పాలకుర్తి అని కొనియాడారు. అదే స్ఫూర్తితో మండలంలోని కవులు, కళాకారులు వారసత్వాన్ని పుచ్చుకుంటున్నారని, బమ్మెర గ్రామానికి చెందిన భుజేందర్ జాతీయ స్థాయిలో కళా రంగంలో రాణించడం అభినందనీయమన్నారు. భుజేందర్ ఉగాది పురస్కారం అందుకోవడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం చీటూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బోయిని సత్తయ్య భార్య బోయిని ప్రమీల అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయంగా రూ.5వేలు ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు, లింగాల గణపురం కాంటెస్టెడ్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి అందించారు. కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు నకీర్త మల్లయ్య, గ్రామ మాజీ సర్పంచ్ ఐల మల్లేశం, మాజీ ఎంపీపీ పసుల సోమ నర్సయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మబ్బు కుమార్, ఓబీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బండారి ప్రభాకర్ పసుల కృష్ణ, ఎలాబోయిన ఎల్లయ్య నకీర్త వీరాస్వామి, సావిల్లా సోమయ్య నోముల యాదగిరి, డాక్టర్ పర్శరాములు చిలు పురం రవి, వెంకన్న, బర్ల రమేష్, బోయిని యాదగిరి, బోయిని మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆనందోత్సవాల మధ్య ఉగాది వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలో ప్రజలు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తీపి, చేదు, మధ్య ఉగాది వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పాత రోజులను మరిచిపోయి కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ బ్రాహ్మణుల వద్దకు వెళ్లి పంచాంగ శ్రవణం చేయించుకున్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు..

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో, అలాగే పోచన్నపేట గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో పూజారి అర్చకులు గ్రామస్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. రాశుల ఫలితం ఆధారంగా పంచాంగ శ్రవణం వినిపించారు, గ్రామస్తులు వారి వారి భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం సమృద్ధిగా పడుతుందదన్నారు. కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడి ఆవరణలో పూజారి పంచాంగ శ్రవణం వినిపించారు. ఈకార్యక్రమంలో, పోతన పేట మాజీ సర్పంచ్ గట్టు మంజుల మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి కాయలు ఆకు పంపిణీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ ప్రజలందరికీ ఉగాది పండుగ రోజు రెండు మామిడికాయలు ఇంటికి సరిపడా మామిడి ఆకులు ఇస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ, దళితరత్న డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య తెలిపారు. ఉగాది రోజు ఉదయం 7 గంటలకు గ్రామ ప్రజలందరూ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి తీసుకొని వెళ్తారు. మహావణాన్ని గౌరవించి మామిడికాయలు మామిడి ఆకులు తీసుకొని వెళ్తున్న గ్రామ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి

నవతెలంగాణ-కొడకండ్ల

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై చింతరాజు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన గొడుగు గౌరయ్య(65) మధ్యాహ్నం సమయంలో పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ తీసుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా రంగాపురం బస్ స్టాప్ మూలమలుపు వద్ద రేగుల గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ వేల్పుల అశోక్ మద్యం సేవించి ట్రాక్టర్ నడపడం వల్ల అదుపుతప్పి వృద్ధుడిని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని 108లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కుమారుడు గొడుగు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో ప్రయాణికుల సౌకర్యార్థం రమేష్ వైండింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో విశ్వావసు నామ నూతన సంవత్సరం ఉగాది రోజు చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయగా మండల ఎస్సై దాసరి సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ ప్రయాణికుల దాహాన్ని తీర్చుటకు దాసారపు రమేష్ బస్టాండ్ పరిధిలో ప్రతి సంవత్సరం చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లబెల్లి రమరవీందర్, మాజీ ఎంపీటీసీ ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో పంచాంగం.. ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-టేకుమట్ల

తెలుగు నూతన సంవత్సరంలో మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఉగాది సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ప్రజలకు ప్రజా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వేదపండితుని చేత ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు.

ఈసందర్భంగా మండల ప్రజలకు సతీష్ గౌడ్ ప్రజా ప్రభుత్వం తరపున ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో.. లస్సీ పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ఆదివారం లస్సీని ఉచితంగా ప్రయాణికులకు, ప్రజలకు పంపిణీ చేశారు. నలమాసి సతీష్ ఆధ్వర్యంలో ఈ లస్సీ ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో యాకూబ్, ఎస్.రవి, కీర్తి నారయ్య, వరదయ్య, వెంకన్న, నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రామాలయంకు సింహద్వారం, పల్లకి వితరణ



నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి మండల కేంద్రానికి చెందిన రెండు కుటుంబాలు ఆలయానికి సింహద్వారం, ఊరేగింపుకు పల్లకిని అందజేశారు. ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు ఊరేగింపుగా పల్లకిని, సింహద్వారాలను ఆలయానికి తీసుకువచ్చారు. సింహ ద్వారం తలుపులను దూదిపాల శైలజ-రాజేష్ కృష్ణ, పల్లకి చెవ్వ సరిత-గోపి దాతలు దేవాలయానికి అందజేశారు. వారికి ఆలయ కమిటీ, అర్చకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు రూ:1,33,04,258 కోట్లు వడ్డీ లేని రుణాలు..

- ఏపీఎం బానోతు రాములు



నవతెలంగాణ-మరిపెడ

మహబూబా బాద్ జిల్లా మరిపెడ మండలంలోని 47 డ్వాక్రా సంఘాలకు రూ.కోటి 33 లక్షల 4 వేల 258 కోట్లు వివిధ బ్యాంకుల ద్వారా సభ్యుల ఖాతాలో జమైనట్లు మరిపెడ ఏపీఎం బానోత్ రాములునాయక్ తెలిపారు. ఆయన "నవ తెలంగాణ"తో మాట్లాడుతూ మండలంలోని గ్రామైక్య సంఘాలకు విడుదలైన వివరాలను వెల్లడించారు. దంటకుంటతండాలో ఆదర్శ వీవోకు రూ.2 లక్షల 61,927లు, బురహాన్‌పురం అరుంధతి వీవోకు రూ.5,21,336, రాంపురం ఆశాజ్యోతి వీవోకు రూ.1,86,328, లక్ష్మ తండాలో భాగ్యలక్ష్మి వీవోకు రూ.7,7019, బాల్ని ధర్మారంలో భద్రకాళి వీవో కు రూ.1,50,608లు, వెంకట్యతండాలో బంగారు తల్లి వీవోకు రూ.3,493లు, బాబోజీ గూడెంలో భారతమాత వీవోకు రూ.3,99,934లు, కుడియతండాలో భవానీ వీవోకు రూ.42,897లు, ఎలమంచిలి తండాలో చైతన్య వీవోకు రూ.2,13,785లు, తాళ్ళూకలు చామంతి వీవోకు రూ.7,34,882లు, గిరిపురంలో చంద్ర వీవోకు రూ.2,89,500లు, మూల మర్రి తండా లో ఇందిరా క్రాంతి కి రూ.2,10,705లు, పూసల తండా లో జీవన బంజర వీవోకు రూ.1,41,149లు, తానం చర్లలో జీవనధార వీవో కు రూ.7,78,211లు, రాంపురంలో జీవనజ్యోతి వీవోకు రూ.3,46,390లు. వెంకంపాడులో ఝాన్సీ లక్ష్మీబాయి, వీవోకు రూ.3,98,847లు, అబ్బాయిపాలెంలో ఝాన్సీ లక్ష్మీబాయి వీవో కు రూ.5,16,795లు, బాల్యా తండాలో కనకదుర్గ వీవో కు రూ.2,18,957లు, ధరావత్ తండాలో లక్ష్మీదేవి వీవో కు రూ.7,7,510లు, బోట్యతండాలో మహాలక్ష్మి వీవో కు రూ.60,720లు, నీలికుర్తిలో మాత్మ గాంధీ వీవో కు రూ.4,88,448లు, భూక్య తండాలో మైత్రి మాక్స్ వీవోకు రూ.1,30,756లు, ఆనేపురంలో నాగేంద్ర వెలుగు వీవోకు రూ.1,33,832లు, బురహాన్ పురంలో ప్రగతి వీవోకు రూ.2,13,708లు, చిల్లంచర్లలో ప్రగతి వీవోకు రూ.4,11,392లు, పురుషోత్తమ యగూడెంలో రాజీవ్ వీవోకు రూ.2,37,778లు, నేతావత్ తండాలో రాజీవ్ గాంధీ వీవో కు రూ.81,865లు, పురుషోత్త మయగూడెం (స్టేజి) వీవోకు రూ.1,47,691లు, వీరారంలో సహజ వీవోకి రూ.6,19,869లు, గిరిపురంలో సాయిబాబా వీవోకి రూ.1,37,284లు, గాలివారిగూడెంలో సరస్వతీ వీవోకు రూ.1,81,202లు, తండ ధర్మారంలో షిరిడి సాయి బాబా వీవోకి రూ.86,565లు, బీచురాజుపల్లిలో శివశంకర్ వీవోకి రూ.4,35,491లు, గుండెపూడిలో సిరి వీవోకి రూ:3,06,525లు, ఊల్లెపల్లిలో సోనియా వీవో కి రూ.1,94,566లు, అబ్బాయిపాలెంలో శ్రీవిద్య వీవో కి రూ.2,71,850లు, రంగాపురంలో శ్రీ ఆంజనేయ వీవో కి రూ.1,12,709లు, ఎల్లంపేటలో శ్రీ గణపతి వీవో కి రూ:4,71,463లు, గుండె పూడిలో శ్రీరామ వీవో కి రూ.4,80,081లు, గాలి వారి గూడెం లో శ్రీరామాంజనేయ, వీవో కి రూ.1,65,739లు, చిలంచర్లలో శ్రీనివాస వీవో కి రూ.1,98,201లు, ఎడ్జెర్లలో శ్రీశక్తి వీవోకి రూ.5,21,120లు, ఎల్లంపేటలో స్వాతి కిరణం వీవో కి రూ.4,10,601లు, ఎల్లంపేట స్వాతిముత్యం వీవోకి రూ.6,59,651లు, గుండెపూడి స్వయంకృషి వీవోకి రూ.1,13,309లు, స్టేజి తండా తెలంగాణ వీవో కి రూ.1,61,389లు, సోమ్లతండా వెంకటేశ్వర వీవో కి రూ.3,00,171లు, మండలంలో 47 వీవోల కు మొత్తం రూ.కోటి 33 లక్షల4 వేలు,258లు స్వయం సహాయక సంఘాల సభ్యులకు చేరినట్లు తెలిపారు.

కొండలమ్మ దేవాలయంలో జాతరకు పోటెత్తిన భక్తులు







నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో కాకతీయుల కాలం నాటి కొండలమ్మ దేవాలయం లో ఉగాది జాతర సందర్భంగా ఆదివారం నిర్వహించిన మహాజాతరలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కొండలమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నో దశాబ్దాల కాలంగా సాంప్రదాయంగా నిర్వహిస్తున్న జాతరకు మండల పరిధిలోని సమీప మండలాల నుండి భక్తులు డప్పు వాయిద్యాలతో, సాంప్రదాయ పద్ధతిలో అధికసంఖ్యలో పాల్గొన్నారు. కొండలమ్మ దేవాలయంలో భక్తుల తాకిడితో కిక్కిరిసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై ఎస్కే.రియాజ్ పాషా అధ్వర్యంలో పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర ప్రచారం విజయవంతానికి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ బంగారం వ్యాపారస్తులు తునగర్ విజయ్ సహకారంతో మైక్ ప్రచారం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన ఈజాతరలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొని కొండలమ్మ తల్లిని దర్శించుకున్నారు.

కొండలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కనకయ్య

పినిరెడ్డిగూడెం గ్రామంలోని శ్రీకొండలమ్మ దేవాలయంలో ఉగాది సందర్భంగా నిర్వహించిన జాతర మహోత్సవాలలో ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో గార్ల-బయ్యారం సీఐ బి.రవి కుమార్, ఎస్సై ఎస్కే.రియాజ్ పాషా, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కొండలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కొండలమ్మ దేవాలయం విశిష్టతను తెలిపే చిత్రపటాలతో ఆనంద్ ఫోటో స్టూడియో యజమాని భూక్య రవీందర్ ముద్రించిన నూతన క్యాలెండర్ ను గార్ల-బయ్యారం సీఐ బి.రవి కుమార్, ఎస్సై ఎస్కే.రియాజ్ పాషా, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, మాజీ జడ్పీటీసీ జాటోతు ఝాన్సీ లక్ష్మీబాయిలతో కలిసి ఎమ్మెల్యే కనకయ్య ఆవిష్కరించారు.

అధికారుల నిర్లక్ష్యంతో స్వచ్ఛ భారత్ మరుగుదొడ్ల నిధులు వెనక్కి



- సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

నవతెలంగాణ-మరిపెడ

అధికారుల నిర్లక్ష్యంతో స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిధులు వెనుకకు పోయాయని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ ప్రాంతంలో మరుగుదొడ్లు లేని నిరుపేదలకు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్క లబ్ధి దారుడు రూ.12 వేల చొప్పున గ్రామ పంచాయతీలకు మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీలకు భారీ మొత్తంలో నిధులు జమ అయినాయి కాని ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించకపోవడం వలన వారు ఈ పథకాన్ని ఉపయోగించుకో లేకపోయారు. ఈ పథకం కింద వచ్చిన నిధులను ఉపయోగించుకో కపోవడంతో పంచాయతీరాజ్ స్టేట్ ఎకౌంట్ ఆఫీస్‌కి ఆ నిధులను తిరిగి జమ చేయాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. మరిపెడ మండలంలో ఈ నిధులను ఉపయోగించుకోకపోవడం వలన అన్ని గ్రామాల్లో లక్షల కొద్ది నిధులను తిరిగి స్టేట్ ఆఫీస్‌కి జమ చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరిపెడ మండలంలోని ఉమ్మడి నీలికుర్తి గ్రామంలో రూ.2,16,000, ఉమ్మడి ఆనేపురం గ్రామంలోని రూ.8 లక్షలు, ఉమ్మడి గుండెపుడి గ్రామంలోని రూ.8 లక్షలను, ఉమ్మడి తానంచర్ల గ్రామంలోని రూ.10 లక్షలను, మరిపెడ మండలంలోని 44 గ్రామ పంచాయతీలు మొత్తంగా రూ.కోటి నిధులు తిరిగి వెనకకు పోవడం అధికారుల నిర్లక్ష్యానికి కారణమన్నారు. ఇప్పటికైనా ఎంపీడీవో, కార్యదర్శిలు క్షేత్రస్థాయిలో విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు జరిగే విధంగా చూడాలని కోరుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న ,నారాయణ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల నిలయం.. గ్రంథాలయం..!





- కనీస వసతులు లేక

ఇన్‌ఛార్జ్ పాలనతో ఇబ్బందులు

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు డివిజన్ కేంద్రం, మున్సిపల్ పరిధిలోని గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు లేక శిథిలావస్థకు చేరుకొని పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయంలో కనీసం పాఠకులకు సరిపడా కుర్చీలు, పరిసరాల అపరిశుభ్రతంగా ఉండడం, ఫ్యాన్లు లేకపోవడం, ప్రత్యేక వాష్‌రూమ్‌లు లేకపోవడం, మహిళా పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. అకాడమిక్ పుస్తకాలు లేకపోవడంతో పాటు గ్రూప్స్‌కు సంబంధించిన పుస్తకాలు లేక పాఠకులు ప్రిపరేషన్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి లైబ్రరీలో అన్ని వసతులు కల్పించాలని పాఠకులు కోరుతున్నారు.

ఇన్‌ఛార్జ్ పాలనతో ఇబ్బందులు..

దంతాలపల్లి మండల గ్రంథాలయంలో గ్రంథ పాలకులుగా చేస్తున్న భూక్య శంకర్‌నాయక్ తొర్రూర్ గ్రంథాలయానికి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రతి వారంలో మంగళవారం, బుధవారం మాత్రమే ఈయన గ్రంథాలయానికి వస్తారు. ఈయన ఉన్నప్పుడే పుస్తక బండాగారం తెరిచి ఉంటుంది. మిగతా రోజుల్లో తాళం వేసి ఉంటుంది. ఈసమయాల్లో పాఠకులు వచ్చి నిరాశగా వెళ్ళిపోతున్నారు. గ్రంథాలయంలో తెలుగు అకాడమీకి సంబంధించిన పుస్తకాలతో పాటు గ్రూప్స్ ప్రిపరేషన్‌కు సంబంధించిన పుస్తకాలు లేక ప్రిపరేషన్‌కు ఇబ్బందిగా ఉంది. పాఠకులకు సరిపడా పుస్తకాలు తెప్పించాలని కోరుతున్నారు.

దుర్గంధ వాసన..

గ్రంథాలయం చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి, ఎదురుగా ఉన్న సైడ్ కాలువల్లో మురుగునీరు నిలిచి దుర్గంధ వాసన వస్తుంది. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల వాహనాలు నిలిపేందుకు స్థలం కూడా లేదు. ప్రతిరోజు 250 మంది వచ్చే ఈ గ్రంథాలయంలో కనీసం తాగునీరు కూడా అందుబాటులో లేదు. టాయిలెట్స్ లేవు. ఉన్న టాయిలెట్స్ సిబ్బంది వాడుకుంటున్నారు. కనీస సౌకర్యాలు కల్పించి, అవసరమైన పుస్తకాలు ఏర్పాటు చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని పాఠకులు కోరుతున్నారు.

అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది



గ్రంథాలయానికి 15 సంవత్సరాలుగా వస్తున్నాను. పాఠకులకు టాయిలెట్స్ లేవు, ఉన్నవి స్టాఫ్ ఉపయోగించుకుంటున్నారు. తాగునీరు లేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో పేరుకుపోయి ఉన్నా చెత్తాచెదారం దుర్గంధంతో గ్రంథాలయానికి రాలేకపోతున్నాం. దీనికి తోడు పక్కనే మూత్ర విసర్జన చేస్తున్నారు. గ్రంథాలయంలోకి దుర్వాసన వస్తుంది. అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది. కాలువలు శుభ్రం చేసి, చెత్తాచెదారం తొలగించాలి.

-ఎ.అంజయ్య, పాఠకుడు, తొర్రూర్

రెగ్యులర్ గ్రంథ పాలకుడిని నియమించాలి

పి.సమ్మయ్య, పాఠకుడు, తొర్రూర్



గత 30 సంవత్సరాలుగా గ్రంథాలయానికి వస్తున్నాను. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రంథాలయం పరిస్థితి ఉంది. రెగ్యులర్ గ్రంథ పాలకుడు లేక వారంలో ఐదు రోజులు పుస్తకబండాగారానికి తాళం వేసి ఉంటుంది. పాఠకులు కేవలం న్యూస్ పేపర్లకే పరిమితమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించి, నిరుద్యోగులకు, విద్యార్థులకు అవసరమైన కాంపిటీషన్ బుక్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా.



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వంపెద్ద పీట

- మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశామని వార్షిక బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా మహదేవపూర్ లోని మసీదులో శనివారం రాత్రి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మైనార్టీ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సఫలం చేసేందుకు మైనార్టీలు క షి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. పదేళ్లలో ఎలాంటి అభివ ద్ధి జరగలేదని మైనార్టీ కార్పొరేషన్, ఫైనాన్స్ ద్వారా అభివ ద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు అందరూ బాగుండాలని ఉపవాసాలు ఉన్నారన్నారు. రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను ద ష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ నెల రోజుల ఉపవాస దీక్ష లు ముగిసాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజం వికాసానికి దోహద పడాలి

- కవి సమ్మేళనంలో సంకెపల్లి శ్రీనివాస

నవతెలంగాణ- మహబూబాబాద్

శ్రీవిశ్వా వసు నామ ఉగాది నూతన సంవత్సరం సమాజ వికాసానికి దోహద పడాలని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకె పల్లి శ్రీనివాస అన్నారు. ఆదివారం స్థానిక బ్యాంక్ కాలనీలోని సంస్థ కార్యాలయంలో ప్రముఖ రచయిత్రి సంకె పల్లి కీర్తన రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉగాది కవి సమ్మేళనంలో ఆయన ప్రసంగిస్తూ నూతన సంవత్సరం సమాజములో రుగ్మతలు నిర్మూలించబడి, ప్రేమ, అభిమానం, క్రమశిక్షణ, మానవత్వము అభివృద్ధి చెంది సమాజం అభివృద్ధి చెంది ప్రశాంతతతో వికసించాలని కోరారు. ఈసందర్భంగా కవులు తమ కవితా పఠనం చేయగా అందరిని ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో సంస్థ అసోసియేట్ అధ్యక్షులు డి.వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా గుర్రం సత్యనారాయణ, బొడ్ల వెంకయ్య , శ్రవిక, వైదతి, నాగేంద్ర నాగేశ్వర్‌రావు, నీలం వెంకటేశ్వర్లు, గొలుగోపు కవిత, అమర్‌నాథ్, వీర స్వామి, శంకరాచారి, వినోద్ కుమార్, పాపయ్యలక్ష్మి కాంతా రావు, కల్లూరి ప్రభాకర్ పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది వేడుకలు

నవతెలంగాణ-గూడూరు

తెలుగువారి నూతన సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని మండలంలోని కొన్ని గ్రామాలలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు సాంప్రదాయాల మధ్య వైభవంగా పండుగ జరుపుకున్నారు. నూతన ఉగాది సంవత్సరం పురస్కరించుకొని ప్రతి పని విజయంతో ముందుకు వెళ్లాలని కోరుకున్నారు. ప్రతి ఇంట్లో ఉగాది పచ్చడి చేసి సాంప్రదాయాల మధ్య నిర్వహించారు మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ దేవాలయంలో శ్రీ విశ్వ వసు సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రావణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వ్యాపారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కిటకిటలాడిన దేవాలయాలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని శివాలయాలు మందరగిరి వెంకటేశ్వర దేవస్థానం సూరారం శివాలయం అంబటిపల్లి అమరేశ్వరాలయం దేవస్థానం బెగుళూరు హనుమాన్ దేవాలయం అన్నారం హనుమాన్ దేవాలయంలో రాపల్లి కోట హనుమాన్ దేవాలయంలో ఆదివారం ఉగాది సందరేగా భక్తులు తెల్లవారుజామున పుణ్యాసన ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందరేగా వేద పండితులచే పంచాంగ శ్రవణం చెప్పించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయంలో ప్రజా నాయకులు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు

కాళేశ్వరంలో పంచంగ శ్రావణం

నవతెలంగాణ-కాళేశ్వరం

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో ఉగాది సందరేగా ఆలయ అర్చకులు ఆలయం ఆవరణంలో భక్తులకు శ్రీ విశ్వ వసు సంవత్సర పంచంగం ను భక్తులకు వివరించాకు. ఆలయంలో వచ్చిన భక్తులు వారి రాశులను బట్టి పంచచంగం వివరించారు. ఉగది రోజున గ్రామస్తులు ముందుగా గోదావరి స్నానలు చేసీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శణలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, జిల్లా నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి మాజీ ధర్మకర్తలు, రాంరెడ్డి,తదితరులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.అలాగే ఆలయం లో ఉదయం కవి సమ్మేళనం నిర్వహించారు. వచ్చిన కవులకు ఆలయం తరుపున సన్మానం చేసి ప్రసాదం అందజేశారు.

ఎల్ఆర్ఎస్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి

సామాజిక సాహితీవేత్త డి.కుమారస్వామి

నవతెలంగాణ-తొర్రూర్

ఎల్ఆర్ఎస్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సామాజిక సాహితీవేత్త డి.కుమారస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్షంలోనున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పక్షాన శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని చెప్పిన ఆ వ్యాఖ్యలపై కట్టుబడి ఉండకపోయినా కనీసం ఎల్ఆర్ఎస్ ను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఆయన కోరారు.



ముగిసిన ఏఐసీడబ్ల్యుఎఫ్ జాతీయ మహాసభలు

నూతన కమిటీలో సభ్యులుగా ఎంపికైన రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

రాంచీ (జార్ఖండ్)లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐసిడబ్ల్యుఎఫ్)జాతీయ మహాసభలు ఈరోజుతో విజయవంతంగా ముగిశాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనుల కార్మికులు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల నష్టపోతున్నారని, ఈ మహాసభలలో ఈ విధానాలపై సుధీరంగా చర్చించటం జరిగిందని రాజయ్య తెలిపారు. అనంతరం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అగ్రిమెంట్లను సింగరేణిలో అమలు చేయకపోవడం , సింగరేణిలో దీరకాలికంగా పెండింగ్ సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో బొగ్గు సంస్థల పరిరక్షణతో పాటు కార్మికుల పలు సమస్యలపై చేయబోయే ఆందోళనలకు పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు . కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చట్టబద్ధంగా ఉన్న హక్కులను లేకుండా బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని ఈ విధానాలకు నిరసనగా మే 20న ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పాటు బొగ్గు గని కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ముగ్గురు ఆఫీస్ బేరర్స్, వర్కింగ్ కమిటీ ఎనిమిది మందిని సింగరేణి నుండి ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. జాతీయ అధ్యక్షులుగా శ్రీవాత్సవ, జాతీయ ప్రధాన కార్యదర్శిగా డిడి రామానందంలను ప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. సింగరేణి నుండి ఉపాధ్యక్షులుగా తుమ్మల రాజారెడ్డి, కార్యదర్శులుగా మంద నరసింహారావు, అల్లి రాజేందర్లతో పాటు వర్కింగ్ కమిటీ సభ్యులుగా మెండే శ్రీనివాస్, మేదరి సారయ్య, విజయగిరి శ్రీనివాస్, కంపేటి రాజయ్య, కుంట ప్రవీణ్ కుమార్ , వెంగళ శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, కంపేటి రాజయ్య, సుమన్ , వెంగల శ్రీనివాస్ లు ఎన్నికైయ్యారు. కార్యక్రమంలో భూపాలపల్లి నుండి సీతా మహాలక్ష్మి, దబ్బేటి లక్ష్మీ పాల్గొన్నారు.



నేడు పీఏసీఎస్‌లో సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు ఇప్ప మొండయ్య అధ్యక్షతన నేడు సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిఈఓ సంతోష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో డైరెక్టర్లు, కొప్షన్ మెంబర్లురైతులు హాజరుకావాలని కోరారు.

ఉత్సాహంగా ఉగాది.. సంబరాలు.

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా ఉగాది పండుగ సంబరాలు ఆదివారం అంగరంవైభవంగా నిర్వహించారు. ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రమైన ఉగాది పర్వదిన శ్రీకోదినామ సంవత్సరానికి వీడ్కోలు పలికి శ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పల్లెల లోగిళ్ళలో పచ్చదనం,రైతన్నలు ఏరువాక ప్రారంబించారు. ఆరు షడ్రుచులతో పచ్చడి,పిండి వంటకాలు, వేగువజామునే మహిళలు నిద్రలేచి తమ ఇంటి ఎదుట వాకిళ్ళు శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. ప్రతి ఇంట్లో పచ్చని మామిడి తోరణాలు, రంగురంగుల పులదండలు వెల్లివిరుశాయి. పిల్లలు,పెద్దలు తెలుగు సాంప్రదాయం వెల్లివిరిచేలా తెలంగాణ సాంస్కృతిని చాటేలా నూతన దుస్తులు ధరించి సందడి చేశారు. ఉదయం ప్రతి ఇంట్లో ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడి చేసుకొని అరగించారు. వేకువజామున పిల్లలు, పెద్దలు నువ్వుల నూనెతో తలంటుకొని స్నానాలు ఆచరించి కంకణాలు ధరించి కొత్త పాత్రలో కొంగొత్త మామిడి కాయలు,కొత్త చింతపండు, కొత్త బెల్లం, వేప పూవు,ఉప్పు,కారంతో కలిసి నోరూరించే ఉగాది పచ్చడి తాగారు.ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

